క్లుప్తంగా

ఘనంగా ఉత్తరారాధన వేడుకలు

ఆదోనిఅర్బన్ : మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా మంగరాయ ఆంజనేయస్వామి ఆలయంలో చివరి రోజు శనివారం ఉత్తరారాధన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ మేనేజర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో రాఘవేంద్రస్వామికి, మంగరాయ ఆంజనేయస్వామి వారికి ఫల పంచామృతాభిషేకం, తేనాభిషేకం, పల్లకీసేవ, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేపట్టారు.

ఆంజనేయస్వామికి నదీ జలాలతో అభిషేకం



నదీ జలాలను పాదయాత్రగా తీసుకొస్తున్న భక్తులు

కోసిగి: స్థానిక కడపాశెం వీధిలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారిని తుంగభద్ర నదీ జలాలతో భక్తులు అభిషేకం చేశారు. ఏటా శ్రావణ మాసం మూడవ శనివారం రోజున సంప్రదాయబద్ధంగా భక్తులు గ్రామం నుంచి వంద మందికి పైగా సాతనూరు గ్రామ సమీపంలో తుంగభద్ర నది వరకు పాదయాత్రగా వెళ్లి అక్కడ పుణ్యస్నానాలు ఆచరించి నదీమ తల్లికి పూజలు చేసి ఆ నీటిని బిందెల్లో మోసుకుని మేళతాళాలతో పాదయాత్రగా తిరిగి సాయంకాలం స్వగ్రామం చేరుకుని ఆ జలాలతో స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. మరికొందరు భక్తులు కోసిగి కొండపై వెలసిన తిమ్మప్ప స్వామి, గ్రామంలో కొలువుదీరిన ఈశ్వర, మార్కండేయ, గీతామందిరరం, ఆలుకూరప్ప, మారెమ్మ దేవి, రామక్కమ్మ దేవి, రామాలయం తదితర ఆలయాల్లో దేవతలను అభిషేకించారు. గ్రామాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని కోరారు.

ఉత్సవాలు ప్రారంభం

కోసిగి: మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ధర్మకర్త యంగళ ఆంజనేయులు, అర్చకులు ఈరేష్ స్వామి ఆధ్వర్యంలో గంగా పూజ, నందికోలు పూజలు గావించారు. నదీ జలాలను తీసుకొచ్చి స్వామి వారికి అభిషేకాలు చేపట్టి హారుతులు ఇచ్చారు. ఆదివారం ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, ఆకు పూజ,వెండి కవచ అలంకరణ, సాయంత్రం శివపార్వతుల విగ్రహాల ఊరేగింపు నిర్వహించనున్నారు.

తాళి, మెట్టెలు అందజేత

ఆదోనిటౌన్ : పట్టణంలోని బోయగేరికి చెందిన ఆదిలక్ష్మి, దస్తగిరి దంపతుల కుమార్తె పల్లవి వివాహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు మనోజ్ కుమార్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే..యల్లమ్మ, ముత్తుస్వామి దంపతుల కుమార్తె పవిత్ర వివాహానికి, శికళ, వీరేష్ దంపతుల కుమార్తె పావని కల్యాణానికికి తాళిబొట్టు, మెట్టెలు, కొంత నగదు, శ కల్యాణానికి తాళిబొట్లు, మెట్లు, కొంత నగదును అందజేశారు.

10లోపు ఈ–క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

కౌతాళం: రైతులు ఈనెల 10వ తేదీలోపు ఈ–క్రాప్ బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శేషాద్రి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్బారాజుతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ మండలంలో 63,513 ఎకరాలకు గాను ఇప్పటి వరకు కేవలం 17,400 ఎకరాలు మాత్రమే ఈ–క్రాప్ నమోదు పూర్తయ్యిందని, 10వ తేదీలోపు 46వే ఎకరాల్లో పంటలను నమోదు చేయాలన్నారు. సిబ్బంది కొరత వల్ల పూర్తి చేయడానికి ఇబ్బందులున్నాయని, ఇందుకు వలంటీర్లను కూడా నమోదులో భాగస్వాం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు రైతులను చైతన్య పరిచి పంట నమోదు చేసుకునేలా చూడాలని కోరారు. ఈ క్రాప్ నమోదు అనంతరం ఈ–కేవైసీ కూడా చేయాల్సి ఉంటుందన్నారు. బంటకుంట సర్పంచ్ గోపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఏపీఓ జుబేర్‌అహ్మద్ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోనిరూరల్ : మదిరె గ్రామం వద్ద ఆదోని పట్టణానికి చెందిన గొల్ల విజయ్, బోయ నాగరాజు మోటార్ సైకిల్‌పై 10 బాక్సు ఓసీ డీలక్స్ విస్కీ కర్ణాటక మద్యం రవాణా చేస్తుండగా దాడి చేశామని సెబ్ సీఐ హరికృష్ణ శనివారం తెలిపారు. కాగా వారు తమను చూసి పారిపోవడంతో కర్ణాటక మద్యం, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేశామని చెప్పారు.

బైక్‌పై నుంచి పడి వృద్ధురాలి మృతి



మృతి చెందిన లక్ష్మీదేవి

పెద్దకడబూరు : బైక్‌పై నుంచి పడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని హెచ్.మురవణి గ్రామ సమీపంలోని నాలుగవ మైలురాయి దగ్గర శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు..హనుమాపురం గ్రామానికి చెందిన వీరేష్‌ఆచారి కోసిగి మండలం జుమాల్‌దిన్ని గ్రామంలో ఆర్ఎంపీగా ప్రాక్టీస్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గోనెగండ్ల మండలం గంజెళ్ల గ్రామానికి చెందిన తన అవ్వ లక్ష్మీదేవి (75)ని జుమాల్‌దిన్నికి తన బైక్‌పై తీసుకెళ్తున్నాడు. నాలుగవ మైలురాయి సమీపంలో రాగానే ఆమె ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతిచెందింది. అయితే వీరేష్ మాత్రం గుర్తు తెలియని బైక్ ఢీ కొట్టడంతోనే ప్రమాదం జరిగిందని చెప్పాడు. స్థానికుల సహాయంతో లక్ష్మీదేవి మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ మహేష్‌కుమార్‌ను వివరణ కోరగా సమాచారం తెలిసిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.



మంత్రాలయంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



బదినేహాల్‌లో..



కోసిగిలో..



కౌతాళంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

వైఎస్సార్..ప్రజల మదిలో చెరగని ముద్ర

మంత్రాలయం: సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ప్రజల మదిలో వైఎస్సార్ చెరగని ముద్రగా నిలిచారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు నివాళులర్పించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన సతీమణి జయమ్మ, ఎంపీపీ గిరిజమ్మ కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. మంత్రాలయంలోని రాఘవేంద్రసర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భీమిరెడ్డి నేతృత్వంలో, మండలంలోని మాలపల్లి, రచ్చుమర్రి, తుంగభద్ర గ్రామాల్లో అడ్వకేట్ గురురాజారావు, రోగప్ప, శ్రీను, బొజ్జప్ప, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మాలపల్లిలో వర్ధంతి సందర్భంగా నూతన పింఛన్ల పంపిణీ చేపట్టారు.

ఆదోనిటౌన్ : వైఎస్సార్ తన పాలనతో ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి మోటార్ సైకిళ్లతో ప్రదర్శనగా గోస్ ఆస్పత్రి రోడ్డు చేరుకొని అక్కడ వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, మనోజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నరసింహులు, గౌస్, కౌన్సిలర్లు బాలాజీ, ఫయాజ్, గోవిందు, మలేకర్ గోవిందు, లక్ష్మన్న, ఆనంద్, చలపతి, చిన్నా, రఘునాథ్‌రెడ్డి, రహీం, వశీం, రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవదాసు, మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ సునార్‌గౌస్, నాయకులు మధు, ఇబ్రహీం, సురేష్, సన్నీ, శ్రీనివాసరెడ్డి, రంగస్వామి, సూరి, మల్లి, పోలీస్ కార్పొరేషన్ డైరెక్టర్ రేణుక, మార్కెట్‌యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్, వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప పాల్గొన్నారు.



ఆదోనిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కౌతాళం: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, సర్పంచ్ పాల్‌దినకర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ చౌదరి బసవరాజు, ఉప సర్పంచ్ తిక్కయ్య, వికలాంగుడు షేక్షావలితో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బదినేహాల్ గ్రామంలో ఉప సర్పంచ్ ప్రసన్నగౌడు ఆధ్వర్యంలో , కుంబళనూరు క్యాంపులో గ్రామ ఇన్‌చార్జి అనిల్, బాపురంలో సర్పంచ్ శిల్ప, ఎంపీటీసీ సౌభాగ్యమ్మ, గురునాథ్‌రెడ్డి కామవరం గ్రామంలో సర్పంచ్ వసంతి, ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నాయకులు వడ్డే రామన్న, రాజ్‌అహ్మద్, ఉమాకాంత్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, వెంకటరామరాజు, మాజీ సర్పంచ్ అవతారం, ఉప సర్పంచ్ ఉమపతి, అబ్దుల్ సమ్మద్ పాల్గొన్నారు.

కోసిగి: స్థానిక హనుమాన్ జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ బెట్టన గౌడ, ఎంపీపీ ఈరన్న, అర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, మాణిక్యరాజు, నాడుగేని నాగరాజు, మంగమ్మ, కోఆప్షన్ మెంబర్ షౌకత్ అలీ, జగదీష్ స్వామి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యుడు బుళ్లి నరసింహులు, హాజి ఉస్మాన్, దొడ్డి నరసన్న, కామన్‌దొడ్డి నరసింహులుగౌడ,గానిగ వీరస్వామి, సోఫిరజాక్, రహీమ్, అయ్యప్ప, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

పెద్దకడబూరు : ప్రజల మనస్సులో మహారాజుగా చెరగని ముద్ర వేసుకున్న నేత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు గవిగట్టు, బసలదొడ్డి, పీకలబెట్ట గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ రామాంజనేయులు, మాజీ ఎంపీపీ రఘురాముడు, నాయకులు రవిచంద్రారెడ్డి, తిక్కన్న, అర్లప్ప, బాబు పాల్గొన్నారు.

ఆదోనిరూరల్ : మండలంలోని విరుపాపురం గ్రామంలో జెడ్పీటీసీ అరుణమ్మ, మాజీ జెడ్పీటీసీ ఆనంద్, సర్పంచ్ ప్రహ్లాద్‌యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపీటీసీ శివకుమార్ పాల్గొన్నారు. పెద్దహరివాణం గ్రామంలో సర్పంచ్ రాముడు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మెడికల్ నాగరాజు, కర్రెప్ప, సున్ను, ఢణాపురంలో మాజీ సర్పంచ్ ఈరన్నగౌడ్ ఆధ్వర్యంలో, నాగనాథనహళ్లిలో మండల ఉపాధ్యక్షుడు హరిహరరెడ్డి, శివారెడ్డి, సంతెకూడ్లూరులో ఎంపీపీ బడాయి దానమ్మ, మాజీ ఎంపీపీ బడాయి పంపాపతి, ప్రతాపరెడ్డి, ఆరేకల్‌లో సర్పంచ్ లోహితప్రియ, వీరస్వామి, నాగలాపురంలో సర్పంచ్ కోట పరమేష్, మాజీ సర్పంచ్ వీరారెడ్డి, బైచిగేరిలో సర్పంచ్ మహాదేవ, చిన్నపెండేకల్‌లో చిలక జయమ్మ, మాజీ సర్పంచ్ జయరాముడు, నెట్టేకల్లులో సర్పంచ్ రామాంజనేయులు, బసరకోడులో సర్పంచ్ రామకోటిరెడ్డి, పెద్దతుంబళంలో సర్పంచ్ ఉచ్చప్ప, వైస్ సర్పంచ్ తిక్కయ్య, నాయకులు బసవరాజ్, నరసయ్య, హనుమంతరెడ్డి నివాళులర్పించారు.

ఆదోని సెంట్రల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేసిన దివంగత సీఎం వైఎస్సార్ జనం మదిలో నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవిశెట్టి ప్రకాశ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ నూర్ పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హుసేన్ బాషా, కలందర్, నాగరాజు,గణేష్ పాల్గొన్నారు.



పెద్దకడబూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



కుంబళనూరు క్యాంప్‌లో..



ఆదోనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు..



మాలపల్లిలో కొత్త పింఛన్ పంపిణీ చేస్తున్న నేతలు





అన్వేటి మఠం వద్ద నుంచే స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు, విశేష అలంకరణలో ఈరన్నస్వామి మూలవిరాట్టు

భక్త వరదా..మమ్మేలుకో

కౌతాళం: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా మూడవ శనివారం ఉరుకుంద ఈరన్నస్వామిని దర్శించుకోవడానికి భక్తులు తరలివడంతో క్షేత్రంలో సందడి నెలకొంది. శ్రావణమాస ఉత్సవాల్లో మూడవ గురు, శని, సోమవారాల్లో భక్తులు తమ ఇలవేల్పును అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకోవడం అనవాయితీ. తెల్లవారు జామున స్వామి వారికి సుప్రభాతసేవ, మహామంగళహారతి, ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు స్వామి సన్నిధిలో పిండి వంటలు వండి నైవేద్యంగా సమర్పించారు.

భక్తులతో కిటకిటలాడిన రణమండల





భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం, .స్వామివారిని దర్శించుకుంటున్న డీఎస్పీ శివనారాయణస్వామి

ఆదోనిఅర్బన్ : శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా పట్టణశివారులోని రణమండల కొండలో వెలిసిన శ్రీ రణమండల ఆంజనేయస్వామి వారి దర్శనార్థం భక్తులు తరలివచ్చారు. దీంతో కొండ ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ నిర్వాహకులు టీజీ పాండయ్య ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, సింధూర సేవ, తులసీ, వడల హారం, పూల అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచి రాత్రి 10 గంటల వరకు స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. జై శ్రీరామ్ అనే నామ స్మరణతో రణమండల కొండ మార్మోగింది. స్వామి వారిని ఆదోని డీఎస్పీ శివనారాయణ స్వామి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. పూజల అనంతరం స్వామివారి జ్ఞాపికను అందజేసి ఆశీర్వచనం చేయించారు. అనంతరం కొండ ప్రాంతమంతా కలియతిరిగి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

నూతన పింఛన్ల పంపిణీ

పెద్దకడబూరు : వైఎస్సార్ పింఛన్ కానుక పథకం ద్వారా కొత్తగా మంజూరైన పింఛన్లను శనివారం వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మ్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ మండలానికి కొత్తగా 132 పింఛన్‌లు మంజూరయ్యాయని చెప్పారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే వారి పరిధిలోనున్న సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ రఘురాముడు పాల్గొన్నారు.



పింఛన్‌ను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

పెద్దకడబూరు : మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మ్మెంట్ కార్పొరేషన్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో శనివారం స్త్రీ నిధి ద్వారా మంజూరైన రుణాలను పొదుపు గ్రూపు సంఘాలకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పెద్దకడబూరు,తారాపురం, రంగాపురం, హనుమాపురం, మేకడోణ గ్రామాలకు కలిపి 6 గ్రామైక్య సంఘాలకు రూ. 33.95లక్షల రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. తీసుకున్న రుణాలను సకాలంలో బ్యాంక్‌కు చెల్లించాలని సూచించారు.

అధికారులతో సమావేశం ఏర్పాటు చేయండి

ఆదోనిఅర్బన్ : ఈనెల 18వ తేదీ నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతున్న సందర్భంగా డివిజన్‌లోని అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదోని పట్టణ కేంద్ర ఉత్సవ సమితి సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ త్వరలోనే అన్నిశాఖల అధికారులతో వారితో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమితి గౌరవాధ్యక్షులు ఎగటి ప్రతాప్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు అర్థగేరి బసవన్నగౌడ్, ఉత్సవ సమితి డివిజన్ ఇన్‌చార్జ్ కునిగిరి నీలకంఠ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

పెద్దకడబూరు : మండల కేంద్రంలో లక్ష్మమ్మవ్వ దేవి నూతన ఆలయ నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. ఆలయ పూజారి విశ్వబ్రాహ్మణ నరసింహాచారి ఆధ్వర్యంలో వేదపండితులు గణపతి పూజ, నవగ్రహపూజ, లక్ష్మిపూజ, శాంతి హోమాలు చేపట్టారు.



రథయాత్ర అనంతరం ప్రహ్లాదుడికి పీఠాధిపతి వందన సమర్పణ



రాఘవేంద్రా నమోస్తుతే..



హరిదాసు వేషంలో వృద్ధుడు



రథాన్ని లాగుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రమణీయం రాఘవుడి రథోత్సవం

వేదభూమి మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం మహారథోత్సవం రమణీయంగా సాగింది. ఈ సందర్భంగా కళాకారులు, భక్తులు చేపట్టిన వివిధ రకాల కార్యక్రమాలు అలరించాయి. వేడుకను కనులారా తిలకించి స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో శ్రీమఠం కిటకిటలాడింది. పలువురు ప్రముఖులు పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

– మంత్రాలయం



నిచ్చెనపై ప్రదర్శన ఇస్తున్న కర్ణాటక కళాకారిణి



కర్ణాటక యువతుల డోలు వాయిద్యాల ప్రదర్శన



ఆకట్టుకున్న యువతుల దరువులు



వాలి, సుగ్రీవుల యుద్ధంలో కళాకారులు



పంటితో బాలుడిని చుట్టూరా తిప్పుతున్న కళాకారుడు